Regd No H/NL 18

విడి ప్రతి 40 పైసలు

శుక్రవారం 19-9-75

Handloom Varities at Heavy Reduction Rates
MODERN STORES
Trunk Road - Nellore

జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 38

క్వాక్, క్వాక్, క్వాక్
50 మహామహులు మైన కామ ప్రతి ఒక్కరికి (కార్డ్బోర్డులు మాత్రమే)
10X విస్కాంటు
ఈ అవకాశం వినాయకలో కూడా వుంది
విజయా హిందాలియం
డిస్ట్రిబ్యూటర్సు
చిన్నబజారు — నెల్లూరు.
ఫోన్ : 1515

# పోలీస్ శాఖలో ఉద్వాసనలు!

## నెల్లూరుజిల్లాలో 7 గురు ఎస్. ఐ. లు, 11 మంది హెచ్.సి. లు, 29 మంది కాన్‌స్టేబిళ్లు ఇంటికిపోయారు!

## ఒంగోలుజిల్లాలో ఒక సి. ఐ., 4 గురు ఎస్. ఐ. లు తొలగింపబడ్డారు!

ఎమర్జెన్సీ పుణ్యాన అధికార వుద్యోగ వర్గాలలో పేరుకొని, కరడుగట్టి కదలగా నికూడానివిలేనంతాపోయిన అవినీతి, అసమర్థత, అలక్ష్యం ను ప్రక్షాళనచేసే సాహసోపేతమైన కార్యక్రమం జిల్లాలకుకూడా దిగివచ్చింది. ఈ ఎమర్జన్సీ వజ్రాయుధం దాటకు చిన్న చితుక వుద్యోగులేకాదు, గజిటెడ్ ఆఫీసర్లేకాదు; ఐ. ఏ. ఎస్., ఐ. పి. ఎస్. వంటి ఆకాశంనుండి నేరుగా భూమిమీద వూడిపడినామనుకునే మహామహులు కూడా గురికాక తప్పడంలేదు.

ఇతర రాష్ట్రాలసంగతి పోనీండి; మన రాష్ట్రంలోనే బోర్డుమెంబర్లు, జిల్లాధికార్లు ఎందరో గౌరవంగా ఇంటికి పంపబడినారు. గౌరవంగా అని ఎందుకంటున్నామంటే, చర్యలు గిర్యలు ఏమీలేకుండా, వారిని యిబ్బంది పెట్టకుండా, మర్యాదగా వుద్యోగవిరమణ చేయించి పంపుతున్నారు; ఎంతో ఔదార్యంతో వ్యవహరిస్తున్నారు. వీరంతా మన ప్రభుత్వాలకు నిజంగా ధన్యవాదాలు చెప్పుకొనిసి దే!

ఇప్పుడు నిర్బంధపు వుద్యోగ విరమణ

మా విలేఖరి

గావింపబడుతున్నవారేనా అవినీతిపరులు, అసమర్థులు? కాదు; ఏ శాఖలోనైనా అధిక సంఖ్యాకులు వాళ్ళుగానే వుంటారు. ఒక్కో శాఖలో అయితే నూటికి ఒక్కరుకూడా మినహాయింపు లేకుండా వుండినా వుండవచ్చు. అందరిమీద ఒక్కసారి చర్యతీసుకోగలరా? అందరినీ ఒక్క సారి ఇంటికి పంపించి నిత్యపాలనను స్తంభింపజేసుకోవడమా? అందులోనూ తరతమ భేదాలున్నాయి. అవినీతిలోనూ చిన్న పెద్ద వున్నారు; అసమర్థతలోను సీనియర్లు జూనియర్లు వున్నారు. ఏ చర్య అయినా ఆ వరుసక్రమంలో, క్రమబద్ధంగా నిలకడగా జరగాలి. మన ప్రభుత్వం ఆ విధంగానే చేస్తున్నది.

జిల్లాలలోకూడా తొలగించవలసిన వారి జాబితాలు తొందరపడి తయారు చేస్తున్నట్టులేదు. ఆయా అధికార్ల, వుద్యోగుల గత చరిత్రలు పొరబట్టి, కూలంకషంగా చర్చించి, పరిశీలించి, పునఃపరిశీలించి తయారు చేస్తున్నారు. ప్రతిశాఖలో ఈ విధంగానే జరుగుతున్నట్లుంది. ఏ జిల్లాకు ఆ జిల్లా కాకుండా, కొన్నికొన్ని జిల్లాలు కలిపి, ఆయా వున్నతాధికార్లు సమాలోచనలు జరిపి తర్వాత చర్యలకుపక్రమిస్తున్నారు. జాబితాలు తయారు చేయడంలో, చర్యలు తీసుకోవడంలో నిర్దేశిక సూత్రాలు కొన్ని వున్నట్లున్నాయి; వాటిని అనుసరిస్తున్నట్లున్నారు.

ప్రస్తుతం పోలీసుశాఖలో పెద్దపెట్టున వుద్వాసనలు ప్రారంభమయ్యాయి. అది

—కొరవ 6 వ పేజీలో



నెల్లూరు టవునులోని ఆక్రమణలు తొలగించబడి, ప్రత్యామ్నాయంగా కొండాయపాలెంలో స్థలాలివ్వబడిన హరిజన, గిరిజన, స్వర్ణకారులకు కలెక్టరాఫీసులో 13 వేది పట్టాలవంపకం చేశారు కేంద్ర కార్మికమంత్రి కె. వి. రఘునాథరెడ్డి.

'రాధ—మాధవ' ప్రారంభోత్సవ వేడుక



రాధ-మాధవ జంట థియేటర్ల ప్రారంభోత్సవ సభలో వుపన్యసిస్తున్న పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు. వేదికమీద ఎడమనుండి: సుబ్బాల వెంకటరత్నం నాయుడు (ఎం. ఎల్. ఏ), బెజవాడ పాపిరెడ్డి (ఎం. పి), కవి-చిత్ర నిర్మాత ఎం ఎస్. రెడ్డి, మంత్రి పి. నరసారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, కలెక్టర్ ఉజ్జ్వలకాంతి రే, హైదరాబాదు ఫిలింసర్కిల్ ఉపాధ్యక్షుడు తిక్కవరపు సుబ్బరామరెడ్డి, నవయుగ అధిపతి-ఆంధ్రఫిలింఛేంబర్ అధ్యక్షుడు పి. చంద్రశేఖరరావు, డి. ఆర్. ఒ. రామచంద్ర-చివర చేతులుకట్టుకుని నిల్చొనివున్నవారు థియేటర్ల అధిపతి దేగా రామగోపాలరెడ్డి (ఎం. ఎల్. సి.)

# పప్పర మెంట్ల కల్తీ-నాయుడుపేట వ్యాపారికి ఆరునెలల శిక్ష!

కల్తీపప్పరమెంట్లు అమ్ముతున్నాడని పి. పొన్నయ్య అనే వ్యాపారస్తుడిమీద, నాయుడుపేట పంచాయతీ ఫుడ్ ఇన్స్పెక్టరు శ్రీ టి. వి. సుబ్బరావు పెట్టిన కేసును, సూళ్ళూరుపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. రాఘవరెడ్డి విచారించి, వ్యాపారస్తుడికి 6 నెలల శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో మూడునెలల శిక్ష విధిస్తు తీర్పు చెప్పారు.

పాలు, పప్పులు, నూనెలు వగైరాల కల్తీకి కేసులు పెట్టడం, శిక్షలు విధించ బడడం విన్నాముకాని, పప్పరమెంట్లకల్తీకి శిక్ష విధింపబడడం మొదటగా వింటు న్నాము. ఈ పప్పరమెంట్లలో ఏమి కల్తీ జరిగిందో తెలియదు. కాని తినుబండారాలకు, పప్పులకు వాడే రంగులు మనుషుల ఆరోగ్యానికి ఏ విధంగా భంగకరాలో, ప్రమాదకరాలో మొన్ననే కాన్పూరు పరిశోధకులు వెల్లడించారు. బియ్యంలో రాళ్ళు కలిపినా, పాలల్లో నీళ్ళు కలిసినా, పంచదారలో బియ్యపునూక కల్తీ అయినా, శనగనూనెలో ఆముదం పాలు ఎక్కువైనా పెద్ద యిబ్బందిలేదు; కాని రంగుల ద్వారా విషప్రయోగంమాత్రం సహించరానిది. అందులోనూ పిల్లలకు సంబంధించిన తినుబండారాలలో ఈ కల్తీ జరిగితే ఎంత ముప్పో వూహించండి. ఆరోగ్యశాఖవారు ఇటువంటి కల్తీలను కఠినంగా నిరోధించి ప్రజల, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం అవసరంకదా!

## జిల్లా వార్తలు

### నాయుడుపేట 'ఏ. సి.' మరణించాడు!

13 ఏళ్ళపాటు నాయుపేట పంచాయతీని ఏకధాటిగా ఏలిన శ్రీ పాత్రాలపాటి శంకరయ్య నెల్లూరుకు ఏదో పనిమీదవచ్చి హఠాత్తుగా అస్వస్థతకు లోనై 13 తేదీ నెల్లూరులో కన్నుమూశాడు. అతని వయస్సు 60 సంవత్సరాలు.

శంకరయ్య ప్రజల మనిషిగా పేరు పొందాడు. ఆ ప్రజాసాన్నిహిత్యంవల్లనే నాయుడుపేట 'ఏ. సి.' అనికూడా పిలువ బడేవాడు. శంకరయ్య సామాన్య కుటుంబీకుడు; అయినా పంచాయితీకి పదమూడేళ్ళపాటు అధిపత్యం సహించగలిగాడంటే అతని వ్యవహారదక్షతే కారణం. పంచాయతీ భవనం, కమ్యూనిటీహాలు, పాఠశాల భవనాలు, మత్స్యమాంసమార్కెట్, ప్రయివేటు, లక్షల ఆదాయాన్ని గడించిపెడుతున్న బస్‌స్టాండు హోటల్ భవనాలు—శంకరయ్య గారి హయాంలో జరిగిన కొన్ని అభివృద్ధి కార్యాలు. వ్యక్తిగత అభిమాన దురభిమానాలకంటే గ్రామాభ్యుదయం శంకరయ్యకు ప్రధానంగా వుండేది. పెసల సుబ్బరామిరెడ్డి తన విరోధి, పంచాయతీలో తనను పదచ్యుతుని చేసిన వ్యక్తి; అయినా నాయుడుపేటకాలేజి విషయంలో శంకరయ్య నేరుగా రెడ్డిగారివద్దకుపోయి, విరాళం కట్టేందుకు ఆయనచేత ఒప్పించి, కాలేజిని సాధించాడు. అటువంటి ప్రజాసేవానిరతుడు శ్రీ శంకరయ్య.

నాయుడుపేట ఒక పుత్తమ పౌరణ్ణి కోల్పోయింది. శంకరయ్య మరణం నాయుడుపేటకు తీరనిలోటు.

### బుచ్చి పశువుల ఆస్పత్రి

ఆగస్టు 15 తేది సందికలో ప్రకటితమైన హెచ్చరికకు ఐదారుమంది రైతుల

—కొరవ 8 వ పేజీలో


# పొగగొట్టాల భుగభుగలు

పరిశ్రమలు అభ్యుదయపు రైలుకు గార్డు చూపిన పచ్చజెండాలు.

గిర్.... ర్.... ర్.... ర్.... మరచక్రాల ధ్వనులు వినడానికి కటువుగావున్నా అవి దేశ ప్రగతి వసంతంలో కోకిల కూజితాలు.

- ★ ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్
- ★ రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ
- ★ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్
- ★ ఆంధ్ర ప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్
- ★ ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక ప్రాతిపదిక సన్నాహాల సంస్థ వంటి అనేక సంస్థలు తోడ్పడతాయి.

అచిరకాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ మనదేశ పారిశ్రామిక అభివృద్ధి పటంలో ప్రముఖ స్థానం అలంకరిస్తుంది.

సమాచార, పౌర సంబంధ శాఖ, హైదరాబాదు.

DIPR No. 9/75-76, Letter No 575/C3/Advt/C3/75. Dt. 25-8-75




అందుకూరుపేట సమితిలోని సాత్ అములూరు ప్రాథమికోన్నత పాఠశాల భవన ప్రవేశోత్సవ వేదికం ముందు : ఆనం సంజీవరెడ్డి, మంత్రి ఆనం వెంకటరెడ్డి, మంత్రి వి. నరసారెడ్డి, భవనదాత రావర్ల రామలింగయ్యనాయుడు.

# తిరిగి తిరిగి కడకు నెల్లూరికి!

1812 జూన్‌నెల నుంచి నాకు సెలవు మంజూరైంది. నేను శ్రీరంగపట్నం నుంచి మద్రాసుకు ప్రయాణమై పోయినాను, మద్రాసులో జాన్ మెక్కెరెల్‌గారిని దర్శించాను. ఆయనలో నాకు చాలామార్పు కనిపించింది. నన్నుచూసి ఆయన చాలా ఆనందించారుకాని, ఆయనవద్ద ఏమీ ఉద్యోగం లేకపోవడంవల్ల నాకేమీ పని కుదర్చలేకపోయినారు. అటు తరవాత ఆగస్టులో నా బంధువులగాన్ని అంతా చూడటానికి నేను నెల్లూరు బయలుదేరి వెళ్ళాను. ముఖ్యంగా ఒంగోలువారి కుటుంబాన్నిచూసి చాలా రోజులు కావడంతో, వారిని చూద్దామని వెళ్ళాను. ఆ కుటుంబానికి గడచిన కొద్ది సంవత్సరాలలో చాలా ఆపదలు సంభవించాయి.

నెల్లూరుకు రావడంతో నా ఆరోగ్యం కొంత కుదుటపడినందుకు నేను సంతోషించాను. సెప్టెంబరులో నా సెలవు అయిపోతున్నది కాబట్టి, నేను శ్రీరంగపట్నం బయలుదేరి పోవడానికి సిద్ధపడుతున్నాను. కాని ఏంచెప్పను! నా దురదృష్టంకొద్దీ నాకు హఠాత్తుగా చాలా పెద్దజబ్బుచేసింది. సర్వాంగాలలోనూ భరించలేని నొప్పి మాత్రమేకాక, చాలా ఆశ్చర్యకరంగా ఒక రాత్రి నా పర్యావయవాలు చచ్చుబడి పోయాయి. ఒక్కముక్కలో చెప్పాలంటే, నా అంతట నేను పక్కమీదినుంచి కదలలేని పరిస్థితి ఏర్పడింది. ఇతరుల ఆసరాతో లేవడానికికూడా, ఇద్దరు మూడు బలశాలుర సహాయం అవసరమైంది. ఆయుర్వేద వైద్యుడు పి. వెంకటాచారి నాకు నాలుగురోజులలో స్వాస్థ్యం కలిగించాడు. మళ్ళీ నాకు బలం చేకూరింది.

ఒక సాయంకాలం నేను దండు వైద్యాధికారి దగ్గరకు వెళ్ళాను. ఆయన డాక్టర్ సట్టన్. గొప్పవైద్యుడు. అనారోగ్య ప్రదమైన శ్రీరంగపట్నం వాతావరణాన్ని బట్టి, నేను అక్కడకు వెళ్ళటం మంచిదాకాదా అని సలహా అడగటానికి వెళ్ళాను. ఆయన నా పరిస్థితిని సాకల్యంగా పరిశీలించి, నన్ను అక్కడకు వెళ్ళవద్దని సలహా ఇచ్చారు. అయితే ఈ సలహా మాత్రమే ఇవ్వటం కాకుండా, తమ పలుకుబడిని వినియోగించి, కలెక్టరుగారైన థామస్ ఫ్రేజర్ గారికి. ఆయన కచేరీలో నాకేదైనా ఉద్యోగం దొరికేటట్లు తప్పక సిఫార్సు చేస్తామనికూడా చెప్పారు.

> వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర
>
> – అనువాదం –
>
> డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు

మళ్ళీ ఆటుతరవాత నేను డాక్టరుగారిని జిల్లాజడ్జి హాగ్‌లార్డ్‌గారినికూడా దర్శించాను. డాక్టరుగారు, నాసూర్పిన పరిచయలేఖ, కలెక్టరుగారికి వ్రాసి ఇచ్చారు. వెంటనే కలెక్టరుగారు నన్ను వారి హుజూరు కచ్చేరీలో ట్రాన్స్‌లేటరుగా నియమించారు. నెలకు 20 వరహాల జీతం ఏర్పాటుచేశారు. ఇక అప్పుడు నేను శ్రీరంగపట్నం జిల్లాజడ్జిగారైన రిడెల్‌గారికి లేఖవ్రాస్తూ, నా రాజీనామాపత్రాన్నికూడా అందులోటాటు పంపాను. ఆలేఖనకలు ఈ క్రింద పొందు పరుస్తున్నాను.

—కొరవ 6 వ పేజీలో



పొదలకూరు సభలో మంత్రి పురుషోత్తమరెడ్డికి సమితిరాజా - జిల్లా మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంటు కాకాణి రమణారెడ్డి స్వాగతం — ఆసీనులైనవారు: సంజీవరెడ్డి, మంత్రి వెంకటరెడ్డి. మంత్రి పురుషోత్తమరెడ్డి. ఎం. పి. జనార్దనరెడ్డి.

